
రామాయణం

# లక్ష్మణుడు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

# భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటీ కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# లక్ష్మణుడు

రచన:

డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి

ప్రధానసంపాదకుడు:

డాక్టర్ ఎస్. బి. రఘునాథాచార్య

ప్రచురణ:

శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, ఐ. ఏ. ఎస్.,

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

1985

# ముందుమాట

అల్లారు ముద్దుగా పెరిగే అందాలబాలల అద్దాల్లాంటి మనసులు ఎంతో నిర్మలమైనవి. వాటిముందు మనమెలాంటి సంస్కారాలను నిలిపితే అవే ప్రతిబింబిస్తాయి. చెరగని ముద్రవేసిన ఆ సంస్కారాలను వాళ్ళు భద్రంగా జీవితమంతా దాచుకుంటారు. భావిభారత పౌరులైన వారెంత సంస్కారంతో పెరిగితే, ఈ దేశాన్ని అంత చక్కగా తీర్చిదిద్ద గలుగుతారు. కనుక మన సంస్కృతిలోని గొప్ప దనాన్ని, భారతజాతికి పెట్టని అలంకారాలై ప్రపంచాన్ని అలరించే మంచిగుణాలను వాళ్ళకు ఉగ్గుపాలతో నూరిపోయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్ని విద్యలు నేర్చినా, ఎన్నెన్ని రంగాల్లో లబ్ధ ప్రతిష్ఠులైనా ప్రజల్లో ఈ సంస్కారం కొఱవడితే ప్రమాణాలు పడిపోయి జాతి అంధకారబంధురమౌతుంది. అందుకే మనదేశంలో పుట్టి, ఏదో ఒక ఆదర్శానికి అంకితమై మనకు గర్వకారణమైన మహాపురుషులు, మహాపతివ్రతల కథలు చిన్నారిపాపలకు అందు బాటులో ఉండేటట్లు చేయడానికే ఈ ప్రయత్నం. ప్రాచీన భారతీయుల మహత్తరాదర్శాలను పరోక్షంగా తెలియజేయడమే ఇందులోని ముఖ్యోద్దేశ్యం.

తిరుమల తిరుపతి దేవస్థానం ఈ సంకల్పంతోనే 'శ్రీనివాస బాలభారతి' అనే పుస్తకమాలను చిన్నపిల్లలకోసం ప్రకటిస్తున్నది. 'మీరు బాలభారతి అన్నా మాకు, మా కుటుంబంలో అందరికీ ఉపయోగిస్తున్న' దంటున్నారు చాలామంది పెద్దలు. తాము చదివి తమపిల్లలచేత చదివిస్తే కొంతకు కొంత మా ఆశయం నెరవేరుతుంది.

ఈ బాలసాహిత్యాన్ని చక్కగా తీర్చి దిద్ది, మంచి రచనలను తయారుచేయించి, అందరికీ అందుబాటులో ఉండేటట్లు సంపాదించిన డాక్టర్ ఎస్. బి. రఘునాథాచార్య (కో-ఆర్డినేటర్ పబ్లికేషన్స్, టి. టి. డి.) గారికి నా అభినందనలు. ఈ ప్రణాళికకు సహకరిస్తున్న రచయితలకు, కళాకారులకు సాధన్యవాదాలు.

ఎస్. లక్ష్మీనారాయణ, ఐ.ఏ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

# స్వాగతం!!

శ్రీవివేకానందయోద్భూతా బాలానాం స్ఫూర్తిదాయినీ।
భారతీ జయతాల్లోకే భారతీయగుణోజ్జ్వలా॥

ఖండ ఖండాంతరాల్లో నాగరికత కన్నువిప్పేనాటికే సభ్యతకు సంస్కారానికి, నైతిక-ధార్మికాదర్శాలకు పేరు పడ్డది మన భరతఖండం. ఈ గడ్డపై పుట్టిన ప్రతిమానవుడు అధర్మాన్ని ఎదిరిస్తూ, ధర్మాచరణంలో తన జీవితాన్ని పండించుకొని, మాధవాభిముఖంగా నడచి మహనీయకీర్తి నార్జించినవాడే. అలాంటి మహాత్ముల సన్నిధి మన సుఖసంతోషాలకు పెన్నిధి. కనీసం వారి జీవితాదర్శాలు మనస్సుల్లో మెదిలితే వాటి ప్రభావం మనమీద ఎంతో ఉంటుంది. 'నేను భారతీయుణ్ణి' 'ఇది తరతరాలనుంచి వస్తున్న నా సంప్రదాయం' 'ఇది నాకర్తవ్యం' అని ప్రతిబాలుడు, బాలిక ఈ దేశసేవకు తనను అంకితం చేసుకొంటారు.

నిజానికి ఈ దేశంలో ఎందరో మహానుభావులు మహాపురుషులు, మహాపతివ్రతలు, మహావీరులు పుట్టి, పెరిగి, చక్కని

సంస్కృతికి పునాదులు వేశారు. స్వచ్ఛమైన జీవనవాహినిని మన దాకా ప్రవహింపచేశారు. ఆహా! మనమెంత అదృష్టవంతులం! మనవెనుక ఎంత ఉదాత్తమైన చరిత్ర ఉంది. ఆ పుణ్యపురుషులు మహాసాధ్వులు ఇక్కడ పుట్టకపోతే మనదిగా మనం చెప్పుకొనే మహత్తరమైన ఈ సంస్కృతి, సభ్యత మనకెలా సంక్రమించేవి? వాళ్ళను అర్థంచేసుకోవడం, వాళ్ళ చరిత్ర మననంచేసుకోడం వారి ఆదర్శాలు స్మరించడంకూడ మనకు గొప్ప విజ్ఞానాన్నందించే విద్యాభ్యాసం. అది ముందు ముందు మనజాతి జీవనప్రవాహంలో కొన్ని ఏండ్లదాకా చెక్కుచెదరని స్ఫూర్తిసౌరభాలను విరజిమ్ముతుంది. అందుకే శ్రీనివాసబాలభారతి ఉదయించింది. ఎందరో మహానుభావుల్ని మీ ముందుంచుతోంది, ఇక మీదే ఆలస్యం.

బాలలూ! రండి! రండి!

నిండుమనస్సుతో మీ కిదే మా స్వాగతం!

క్రోధన
24-6-1985

ఎస్. బి. రఘునాథాచార్య
ప్రధానసంపాదకుడు

అన్నకోసం, అన్నమాటకోసం అన్నింటినీ త్యాగం చేయడం అంత తేలికైన పనికాదు. అలాగే అనుజుడికోసం అలమటించిపోయే అన్నలుకూడా చాలా అరుదుగా ఉంటారు. ఒకతల్లి కడుపున పుట్టి కూడా అన్నమాటను అవహేళన చేసే తమ్ముళ్ళకీనాడు లోటులేదు. కాని; ఒకే తల్లికి పుట్టకపోయినా, అన్నను చూడకుండా ఉండలేనని, ఆయనకోసమే తన జీవితమని సర్వస్వాన్ని వదిలిపెట్టి, నిద్రాహారాలు లేకపోయినా కంటికిరెప్పలాగా, తోడు నీడగా అడవుల్లో కూడా ఆయన్నే అంటిపెట్టుకుని తన జీవితాన్ని ఒక మహత్తరమైన ఆదర్శంగా నిలబెట్టాడొక తమ్ముడు. ఆయనెవరో తెలుసా? సేవాభావానికి ప్రతీక, విలక్షణమైన జీవితలక్ష్యంగల మహనీయుడు లక్ష్మణుడు.

అన్న, రూపుదాల్చిన ధర్మమైతే; తమ్ముడు కర్తవ్యదీక్షకు మారుపేరు. 'మీ వదినను భాగీరథీ తీరంలో వదిలి రమ్మ'న్నప్పుడు-అలా ఎందుకు చేయా

లని గాని, నేను చేయలేనని గాని చెప్పలేదు. రాజు అనుశాసనాన్ని శిరసావహించి చెప్పినట్లే చేసి లోలోపల కుమిలిపోయినాడు. శీలవతి, వినయవతి అయిన భార్య ఎక్కడైనా దొరకవచ్చుగాని, ఇలాంటి తమ్ముడెక్కడ దొరుకుతాడని అందుకే అంతగా ఆనాడు బాధపడ్డాడు రామభద్రుడు. అలాంటి లక్ష్మణుని సేవాభావం, కర్తవ్యదీక్ష, త్యాగనిరతి, మనకూ ఆదర్శం కావాలి. ఆనాడే మనరాజ్యం రామరాజ్యమౌతుంది.

—ప్రధానసంపాదకుడు.

# లక్ష్మణుండం

రామాయణం, మహాభారతం, మహాభాగవతం అనే మూడు మహాకావ్యాలు భారతీయులకు చదువదగిన గ్రంథాలే కాదు-అను సరించవలసిన ఆదర్శాలకు అవి నిలువుటద్దాలు. భారతదేశాన్ని మనం పర్యటించి దర్శించవచ్చు. భౌగోళిక సౌందర్యాన్నీ, రక రకాల భాషలనూ, విభిన్నాభిరుచులనూ తెలిసికొనవచ్చును. కాని భారతీయులకు ప్రియమైన విలువలను గూర్చి, భారతీయుల జీవిత లక్ష్యములను గూర్చి, దైనందిన జీవితంలో వారు నిర్వహించే ఆచార వ్యవహారాలను గూర్చి, పుట్టినది మొదలు గిట్టినంతవరకు వారు ఆచరించే సకలకర్మలను గూర్చి క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే ఈ కావ్యాలను చదువవలసిందే. భారతదేశ ప్రజలకు ఏ రంగంలో సేవచేయడానికైనా కావలసిన సంస్కారాన్నీ, ధర్మాభిరతినీ, లక్ష్యశుద్ధినీ ఈ కావ్యాలు కలిగిస్తాయి.

ఏమీ తెలియదు:

రాముడు, సీత, లక్ష్మణుడు, భరతుడు, ఆంజనేయుడు, ప్రహ్లాదుడు, భీష్ముడు, అర్జునుడు, శ్రీకృష్ణుడు మున్నగు వారిని గూర్చి, వారు చేసిన గొప్పపనులను గూర్చి మనకు తెలియ

ఉంటె మనభాషలో చాలాభాగం మనకు తెలియనట్లే. మనజాతీయాలు, మనలోకోక్తులు, మనసామెతలు, మనపదబంధాలూ, మనజానపదుల కథలు, పాటలు, మనపండితుల సమున్నతభావాలు మన మనసులకెక్కవు.

రామాయణమే లేకపోతే !

రామాయణం చదువనివాడు ఈ దేశంలో ఏమీచదువనివాడే రామాయణకావ్యాన్ని వ్రాసిన వాల్మీకి ఎంత తపోధనుడో ! ఎంత ఋషిహృదయుడో ! ఎంత మానవతామూర్తియో ! ఎంత ఆదర్శవాదియో ! ఆతని కావ్యనాయకుడు ఉన్నతసంస్కృతి ప్రమాణాలందుకున్న ఒక జాతికి పూజనీయుడైనాడు, దైవమైనాడు. ప్రపంచంలో ఏ కావ్యానికి ఇంత ఆదరం లభించలేదు. రామాయణ రచన జరిగి కొన్నివేల ఏండ్లయినది. కాని రామాయణంలో వాల్మీకి వర్ణించిన వివాహవ్యవస్థ, సోదరప్రేమ, పితృవాక్య పరిపాలన, స్నేహధర్మం, దాంపత్యవైభవం, ధర్మాగ్రహం, సౌశీల్యం, త్యాగం, సేవాతత్పరత, ప్రజారంజనంవంటి విలువైన ధర్మాలను నేటిక్రీ మనం గౌరవిస్తున్నాం. ఇప్పటికీ సంఘంలో ఒక మనిషిని విలువకట్టడానికి ఈ ఆదర్శాలను కొలతబద్దలుగా తీసుకుంటున్నాం. రామాయణంలోని ఆదర్శాలపట్ల భారతీయులకు

ప్రేమ ఆదరం ఉన్నంతకాలం ఈదేశంలో రామాయణం పిల్లలకూ పెద్దలకూ పండితులకూ పామరులకూ భక్తులకూ కవితానురక్తులకూ ఆదర్శమహితంగా ఉంటూనే ఉంటుంది. రామాయణాన్ని కాదని మంచిని ప్రచారం చేయడం ఈ దేశంలో సాధ్యంకానిపని. రామాయణం మహాకావ్యంగానే కాక ధర్మశాస్త్రంగా నీతిశాస్త్రంగా మనకు దర్శనమిస్తుంది.

రాముడికథే రామాయణం:

"రామో విగ్రహవాన్ ధర్మః" అంటే రాముడు మూర్తీభవించిన ధర్మం. వాల్మీకి తాను రామాయణం వ్రాయడంకంటె పూర్వం ఒక ఉత్తమ పురుషునిగాథను కావ్యంగా వ్రాయాలని ఆలోచిస్తున్నప్పుడు, నారదుడు అతనికి శక్తిమంతుడు ధర్మజ్ఞుడు కృతజ్ఞతాబుద్ధికలవాడు సత్యవాది దృఢవ్రతుడు సదాచార సంపన్నుడు సర్వభూతహితుడు విద్వాంసుడు కర్తవ్యపరాయణుడు ప్రియదర్శనుడూ అయిన రాముణ్ణి గూర్చి వివరిస్తాడు. ఆ రాముడి కథే రామాయణం. అంటే చదువదగిన పుస్తకం ఈ గుణాలను సూటిగానో చాటుగానో చెప్పగలగాలి.

ఆదర్శాలకు ఆటపట్టు:

రామాయణంవంటి కథల్లో పాత్రలు ఒక గుణానికి ఒక ధర్మానికి ఒక మనస్తత్వానికి ప్రతీకలుగా ఉంటాయి. అంటే కొన్నిలక్షణాలకు ఆ మనిషి లక్ష్యంగా చిత్రింపబడతాడు. ఆ కారణం చేత కథకంటే ఆ కథ మనకు అందిస్తున్న ధర్మం, సౌందర్యం, ఆదర్శం ప్రాధాన్యం వహిస్తాయి. కనుక అన్నికాలాలలోనూ అన్ని దేశాలలోనూ ఇటువంటి కథలకు సహజంగానే ప్రాచుర్యం లభిస్తుంది. మంచికోసం పోరాటం, మంచికోసం కష్టాలను ఎదుర్కోవడం మంచికోసం సుఖాన్ని తృణప్రాయంగా భావించడం వంటి శాశ్వతమైన విలువలకు దేశాల పొలిమేరలు ఉండవు. కాలాల పరిమితులుండవు.

రామాయణంలో త్యాగానికి సత్యానికి శౌర్యానికి అనవాళ్ళుగా నిలిచిన పాత్రలు ఎన్నో ఉన్నవి. రాముడు సరే. అతడు కావ్య నాయకుడు; భారతప్రజల మనోనాయకుడు. అతని తరువాత మనం లక్ష్మణుణ్ణి పేర్కొనవచ్చును.

లక్ష్మణుణ్ణి పూర్తిగా అర్థం చేసుకోవడానికి రేఖామాత్రంగానైనా మనకు రామాయణకథ తెలిసిఉండాలి. రామాయణంకథ స్థూలంగా అందరికీ తెలిసిందే. అయినా కొన్నిపంక్తుల్లో ఇక్కడ సంక్షిప్తంగా వివరిస్తాను.

సీతాకల్యాణం:

దశరథుడనే మహారాజు. అతనికి కౌసల్య, సుమిత్ర, కైకేయి అని ముగ్గురు భార్యలు. సంతానంలేకపోవడంవల్ల పుత్ర కామేష్టిని నిర్వహించి ఆ యజ్ఞఫలంగా నలుగురు కొడుకులను కన్నాడు. కౌసల్య కొడుకు రాముడు. సుమిత్రకుమారులు లక్ష్మణ శత్రుఘ్నులు. కైకేయి సుతుడు భరతుడు. ఈ రాకుమారులకు కులగురువు అయిన వసిష్ఠుడు విద్యాబుద్ధులు నేర్పినాడు. విశ్వామిత్రుడను ఋషి రామ లక్ష్మణులను తనవెంట తీసికొనిపోయి వారికి ధనుర్విద్యారహస్యా లను తెలియజేసి వారిచేత తాటకను సుబాహుణ్ణి వధింపజేసి తన యజ్ఞాన్ని కాపాడుకున్నాడు. యజ్ఞం అయిపోయిన తర్వాత రామ లక్ష్మణులను మిథిలానగరానికి తీసికొనిపోయి అక్కడ జనకుడు ప్రకటించిన సీతాస్వయంవరంలో ప్రవేశపెట్టాడు. రాముడు స్వయం వరానికి వచ్చిన వీరులకు వశంకాని శివధనుస్సును ఎక్కుపెట్టి విరిచి సీతను పరిణయమాడాడు.

అవనిజతో అడవికి:

ఈ పెండ్లి సందర్భంగానే రాముని తమ్ముళ్ళ పెళ్ళిళ్ళు కూడా జరిగాయి. లక్ష్మణునికి ఊర్మిళను, భరతునికి మాండవిని. శత్రుఘ్నునికి శ్రుతకీర్తిని ఇచ్చి జనకుడు వివాహంచేశాడు.

ఆ సమయంలో అక్కడికి వచ్చిన పరశురాముని క్రోధాన్ని శాశ్వతంగా ఉపశమింపజేసి రాముడు అయోధ్యకు వచ్చినాడు. దశరథుడు రామునికి పట్టంకట్టి తాను అడవులకు పోవాలని నిశ్చయించుకున్నాడు. ప్రజలంతా సంతోషించారు. కాని మంథర అనే దాసి దుర్బోధవల్ల కైకేయి హృదయంలో ప్రలోభం ప్రజ్వలించింది. రాముడు పద్నాల్గేళ్ళపాటు వనవాసం చేయాలని భరతునికి రాజ్యాభిషేకం జరగాలని కైకేయి రాజును ఒప్పించింది. తండ్రిమాటగానే రాముడు కైకేయి కోరికలకు తలఒగ్గినాడు. తాను అడవికి ప్రయాణంకాగా సీతాలక్ష్మణులు అతణ్ణి అనుసరించినారు.

కంటికిరెప్పలా ...

కొడుకు ఎడబాటును సహించలేని దశరథుడు కన్నుమూసాడు. మేనమామ ఇంట్లో ఉన్న భరత శత్రుఘ్నులకు కైకేయి చేసిన కుట్ర అయోధ్యకు వచ్చిన తరువాత తెలిసింది. రాముని లాగానే జటావల్కలాలు ధరించి భరతుడు రాముని దగ్గరికి పోయి అయోధ్యకు రమ్మని బ్రతిమాలి విఫలుడై అతని పాదుకలనుతెచ్చి వాటికి పట్టముగట్టి రాముని ప్రతినిధిగా తాను ఉన్నాడు. రాముడు అడవిలో రాక్షసులను వధిస్తూ, మునుల ఆశ్రమాలకు రక్షణ కల్పిస్తూ చాలాకాలం గడిపాడు. లక్ష్మణుడు ఎల్లవేళలా


PANI

జాగరూకుడై అన్నకు నీడగా ఉంటూ వనవాసాన్ని సుకరం చేశాడు. పర్ణశాలలను నిర్మించేవాడు. కందమూలాదులను తెచ్చి ఇచ్చేవాడు.

### లంకపై దాడి:

ఒకనాడు ఒక మాయలేడి వలలో పడి రాముడు ఆశ్రమానికి చాలా దూరంగా వెళ్ళిపోయాడు. దూరంనుంచి రాముని ఆర్త నాదంలా ఒక ధ్వని వినిపించింది. అది రాక్షసమాయ అని వదినెను సమాధానపరచటానికి లక్ష్మణుడు ఎంత ప్రయత్నం చేసినా ఆమె వినక లక్ష్మణుని సౌశీల్యాన్ని శంకించినట్లు మాట్లాడినది. గత్యంతరం లేక లక్ష్మణుడు ఆశ్రమాన్ని విడిచిపోగా మాయ వేషంతో రావణాసురుడు వచ్చి ఆమెను ఎత్తుకపోయాడు. సీతను గానక రామలక్ష్మణులు ఎంతో బాధపడి, జటాయువు అనే పక్షివల్ల కబంధుడనే రాక్షసునివల్ల సీతావృత్తాంతాన్ని కొంత తెలుసుకుని కిష్కింధకు రాజైన కపిరాజు సుగ్రీవునితో మైత్రిచేసి హనుమంతుని ద్వారా సీత లంకలో ఉన్న సంగతి తెలుసుకుని, సుగ్రీవుని సైన్యంతో లంకపై దాడికి నడుంకట్టారు.

### రమ్యమైన రామరాజ్యం:

రావణుని తమ్ముడు విభీషణుడు రాముని శరణు కోరివచ్చినాడు. రాముడు అతనిని ఆదరించి లంకకు రాజుగా గుర్తించాడు.

రామబాణానికి రావణుడూ, అనేక రాక్షసవీరులూ బలి అయ్యారు. రావణుని కొడుకు ఇంద్రజిత్తు లక్ష్మణుణ్ణి యుద్ధంలో ముందు మూర్ఛితుణ్ణి చేసినా, తరువాత లక్ష్మణుని బాణాగ్నికి భస్మ మయ్యాడు. సీతతో లక్ష్మణునితో, ఆంజనేయాది కపివీరులతో రాముడు అయోధ్యకువచ్చి భరతునికి ఆనందాన్ని ప్రసాదించి పట్టాభి షిక్తుడయ్యాడు. ఆ రాముని పరిపాలనలో ప్రజలంతా సుఖశాంతు లతో నిత్యకళ్యాణం పచ్చతోరణంగా బ్రతుకులను పండించు కున్నారు.

రాజాజ్ఞ :

రావణుని చెరలో ఉన్న సీతను రాముడు ఏలుకోవడం పౌరుల్లో కొందరికి అధర్మంగా కనిపించినది. కాని రాముడు ఆ సందేహాన్ని ప్రజావాక్యంగా భావించి సీతను అడవిలో వదలి పెట్టవలసిందని లక్ష్మణుని ఆజ్ఞాపించినాడు. లక్ష్మణుని హృదయం తల్లడిల్లినది. కాని రాజాజ్ఞగా భావించి అవని చేశాడు.

దేశబహిష్కారం :

లక్ష్మణుని నిర్యాణం కూడా ధర్మబద్ధంగా త్యాగమహితంగా ఉన్నది. రామునితో యముడు రహస్యంగా మాటాడుతున్నప్పుడు లోనికి ఎవరూ వెళ్ళకుండా లక్ష్మణుడు కాపున్నాడు. కాని దుర్వా

ముడు వచ్చి లోనికి వెళ్ళనివ్వకపోతే వంశనాశనం అయ్యేట్లు శపిస్తానని బెదరించాడు. లోనికి పోనిచ్చినందుకు తనకు శిరచ్ఛేద దండనం ఎలాగూ తప్పదు. తన మూలాన వంశక్షయం ఎందుకని లక్ష్మణుడు దుర్వాసుణ్ణి లోనికి పోనిచ్చాడు. యముడు వెడలి పోయినాడు. బ్రాహ్మణుల ఉపదేశాన్ని అనుసరించి రాముడు శిరచ్ఛేదశిక్షతో సమానమైన దేశబహిష్కారాన్ని లక్ష్మణునికి విధించాడు. లక్ష్మణుడు సరయూనదిలోనికి పోయి తన ఐహిక జీవితాన్ని చాలించాడు.

అన్నతో సహవాసం :

రామాయణంలోని పాత్రలు చాలా రమ్యమైనవి. లక్ష్మణుడు రాముని తమ్ముడు. సుమిత్రకు పుట్టిన కవలలో ఒకడు. రాముడు నల్లనివాడు. లక్ష్మణుడు పాలవలె తెల్లనివాడు. గుణంకూడా పాలవంటిదే. బుస్సున పొంగిపోతాడు. ఆగ్రహం వచ్చినాసరే అనుగ్రహం వచ్చినాసరే. ఆ పాలపొంగుమీద, అన్నగారిమాట నీటిబొట్టు పడగానే చప్పున చల్లారిపోతాడు. నలుగురు అన్నదమ్ము లలో విశ్వామిత్రుడు రామలక్ష్మణులను వెంటతీసికొని పోవడంలో విశేషమున్నది. లక్ష్మణుడు రాముణ్ణివిడిచి ఉండలేడు. అతనిది సగుణభక్తి. భరతునిది నిర్గుణభక్తి. రాముడు అడవిలో ఉన్నా, అయోధ్యలోఉన్నా భరతుని హృదయంలో ఉన్నవాడే. కాని లక్ష్మణునికి అలాకాదు. అతని కన్నెదుట రాముడు నిలిచిఉండాలి.

వధ్నాలుగేళ్ళ అతడు భార్యను విడిచి, అంతఃపురంలోని సర్వ సౌఖ్యాలను విడిచి అడవుల్లో రామునికి అనుచరుడై తనకు విధించిన వనవాసం కాకపోయినా అన్నతో సహవాసం చేశాడు.

## అన్నను తండ్రిగా భావించు!

అన్న అతనికి దైవం. అన్న అతనికి గురువు. అడవికి పోతుంటే సుమిత్ర అతనితో ఇలా అంటుంది—"నాయనా, అడవినే అయోధ్యగా భావించు. సీతను నన్నుగా భావించు. మీ అన్నను తండ్రిగా భావించు". ఈ ఉపదేశం అప్పటికీ ఇప్పటికీ ప్రతి తల్లీ తన కొడుకులకు చేసేదే. లక్ష్మణుడు ఈ ఉపదేశాన్ని ఆదేశంగా భావించి ఆ వధ్నాలుగేళ్ళ కంటికి నిద్రలేకుండా తన అన్నా వదినెలను సంరక్షించుకున్నాడు. ప్రొద్దున్నే లేచి వదిన పాదాలకు అభివందనం చేసేవాడు.

## కోపానికి మరో పేరు:

అతని కోపస్వభావం—ఆ బుసకొట్టే గుణం బహుశః అతని పూర్వజన్మ రహస్యానికి సంబంధించినదై ఉంటుంది. శ్రీమన్నారాయణుడు శ్రీరాముడై జన్మించగా అతని పానుపైన ఆదిశేషుడు లక్ష్మణుడై అవతరించాడని పురాణాలు చెపుతున్నాయి. కైకేయిని చంపుతాననీ, దశరథుణ్ణి హతమారుస్తాననీ, అన్నకు పట్టాభిషేకం కాకపోవడం అధర్మమనీ మహాక్రోధంతో మిన్నులందుకుంటాడు

లక్ష్మణుడు. కాని రాముని సహనగుణం పితృవాక్యపరిపాలనం అతణ్ణి కట్టివేస్తాయి.

**సీతాపహరణానికి నాంది:**

అడవిలో శూర్పణఖ మాయవేషంతో వచ్చి ఎంతటి ధీరుణ్ణయినా వలలో వేసుకోగల సామర్థ్యాన్ని ప్రదర్శించినా లక్ష్మణుడు నిగ్రహాన్ని ప్రదర్శిస్తాడు. కాని ఆ రక్కసిని కురూపిచేసి వదిలి పెట్టే వరకు ఆగలేదు అతని మనస్సు. ఆ రక్కసి కురూపికావడమే సీతాపహరణానికి దారితీసింది.

**అంతా దివ్యలీల:**

మారీచుడు బంగారులేడిగా మారి సీతమనస్సును దోచుకుని రాముణ్ణి తనవెంట పరుగిడేటట్లు చేసివేస్తాడు. అప్పుడు లక్ష్మణుడు సీత అన్నమాటలకు నిగ్రహం కోల్పోకపోయి ఉంటే రావణాసురుని కుతంత్రం ఫలించి ఉండేదికాదు. లక్ష్మణుని ఈ మహోద్రేకంలో ఏ దైవరహస్యం దాగి ఉన్నదో! తన్ను అనరాని మాటలు సీత అన్నా లక్ష్మణుడు కొంతమేరకు సహించినాడేగాని మరీ భరించలేకపోయాడు. దీనికి ఫలితం సీతావహరణం. అతర్వాత రాక్షస సంహరణం.

**తోడు - నీడ :**

జానకి లేని ఆశ్రమాన్ని చూసినప్పుడు రాముని వేదన లక్ష్మణుడే విన్నాడు. లక్ష్మణుడే అప్పుడతనికి తోడు. రాముడు స్పృహ కోల్పోయినప్పుడు లక్ష్మణుడే శీతలోపచారాలు చేశాడు.

కబంధుని హననంలో, ఖరదూషణాదులతో యుద్ధం చేస్తున్న ప్పుడూ రామునికి లక్ష్మణుడు తోడ్పడ్డాడు.

**ఇదే వీరరసం :**

లంకపై దండెత్తకుండా సుగ్రీవుడు రాజ్యప్రాప్తి వల్ల కలిగిన సుఖాల్లో తేలియాడుతుంటే లక్ష్మణుని కోపజ్వాల మళ్ళీ రగుల్కొన్నది. అయితే ఈ కోపం రావణసంహారానికి లంకా విజయానికి శ్రీకారం చుట్టింది. ధర్మబద్ధులైన వాళ్ళ కోపం ఎప్పుడూ శివంకరం గానే పరిణమిస్తుంది. ఇదే ధర్మాగ్రహం, ఇదే వీరరసం, అందుకె లక్ష్మణుడు వీరమూర్ధన్యుడు.

**ఈ అందెలుమాత్రం వదినవే !**

రావణుడు సీతను లంకకు ఆకాశమార్గాన విమానంపై తీసుకుని పోతుండగా ఆమె తన నగలను తీసి క్రిందికి పారేసింది. అవి కిష్కింధలోని కపివీరుల చేత బడ్డాయి. శోకనొ వెతు

తున్నంటూ కిష్కింధకు వచ్చిన రామలక్ష్మణులకు కపివీరులు ఆ నగలను చూపిస్తారు. ఆ నగలను చూడగానే రాముడు శోక పరవశుడౌతాడు. వీరలు వీరలుగా వస్తున్న దుఃఖంతో ఆ నగలను అనవాలు పట్టమని లక్ష్మణుణ్ణి అడుగుతాడు. అప్పుడు లక్ష్మణుడు అన్నమాట అతని సౌశీల్యానికి నిదర్శనం. భారతీయులు స్త్రీల పట్ల చూపుతున్న గౌరవాదరాలకు చిహ్నం. ఇక్కడ ఒక ఆదర్శ పాత్రుడైన మరిది మనకు దర్శనమిస్తాడు. ఇంతటి మహనీయుని హృదయాన్ని భక్తి భావంతో నింపగలిగిన ఆ పరమసాధ్వి జానకి ఎంతటి ధన్యురాలో! ఈ సన్నివేశాన్ని సృష్టించి విశ్వసాహిత్యానికి ఒక మహోదారమైన విలువను ప్రసాదించిన వాల్మీకి ఎంతటి మహాకవియో!

"అన్నా ఈ కర్ణకుండలాలెవరివో నేనెరుగను. ఈ తార హారాలు ఎవరివో నాకు తెలియదు. ఈ రత్నఖచితకంకణాలను నేనెన్నడూ చూడలేదు. కానీ ఈ అందెలు మాత్రం మా వదినవే. ఎందుకంటే నేను ప్రతి ఉదయం ఆమె పాదాలకు నమస్కరిస్తూ ఈ అందెలను దర్శించుకునేవాణ్ణి."

ఇలాంటి మరిది కావాలి।

ఇప్పటికీ భారతదేశంలోని వదినలందరూ ఇలాంటి మరదు లుంటే ఎంతబాగుంటుందని ఆకాంక్షిస్తుంటారు. బహుశః ఈ శ్లోకమే గాథాసప్తశతిలోని ఒక గాథకు ఊపిరి పోసి ఉంటుంది.

ఒక మరది తన వదినతో అదోరకంగా మాట్లాడుతుంటే ఆమె వానికి సీతారామలక్ష్మణులున్న పటాన్ని చూపిస్తుందట।

రాముడే ఆశ్చర్యపడినాడు:

లక్ష్మణుని ధైర్యసాహసాలు రామాయణమంతా పరచుకొని ఉన్నాయి. కానీ రామరావణయుద్ధంలో లక్ష్మణుడు చూపిన అస్త్ర లాఘవం రాముణ్ణే చకితుణ్ణి చేసింది. అంతటి ఇంద్రుణ్ణి విజితుణ్ణి చేసి ఇంద్రజిత్తు అనే బిరుదును సంపాదించిన మేఘనాథుడు అంతంత మాత్రాన లొంగిపోయే ఘటంకాదు. వాడు మాయా యుద్ధంలోనూ ఆరితేరినవాడు. అలక్ష్యగాత్రుడై పరిపరివిధాల రఘువీరుని సైన్యాలను తునుమాడుతుంటే లక్ష్మణుడు ఎదుర్కొ న్నాడు. లక్ష్మణుని ప్రతాపాగ్నిని ఇంద్రజిత్తు సహించలేక పోయాడు. ఇంద్రజిత్తు ప్రయోగించిన అస్త్రాల నెన్నింటినో వమ్ముచేసి చివరకు లక్ష్మణుడు అతనిని వధించినాడు.



సీతలభించినా ....

రావణుని బాణప్రయోగానికి రామలక్ష్మణులు మూర్ఛితు లయ్యారు. రాముడు ఆదిత్యహృదయాన్ని ధ్యానించి తేరుకున్నాడు. కాని లక్ష్మణుడు మృతునిలాగా పడిఉండడం చూసి రాముడు శోక తప్తుడౌతాడు. సీతవంటి భార్యదొరకవచ్చు, కాని ఎంత ప్రయత్నం చేసినా లక్ష్మణునివంటి సోదరుడు దొరకడం అసంభవం అని వాపోతాడు. అంతేకాదు ఎంతకోపంలో ఉన్నా లక్ష్మణుడు తనతో ఎన్నడూ అప్రియంగానూ, కఠినంగానూ మాట్లాడి ఉండలేదని బాధపడి పోతాడు. తాను దుఃఖంలో ఉన్నప్పుడు తనను ఓదార్చిన లక్ష్మణుడు రణరంగంలో అలా నిశ్చేష్టుడై పడిఉండడం రాముణ్ణి ఎంతో విరక్తుణ్ణి చేస్తుంది. ఒకవేళ సీత తనకు తిరిగి లభించినా తన మనస్సుకు సంతోష మెక్కడిదని సీతపట్ల తనకున్న ప్రేమకంటె లక్ష్మణుని పట్ల తన సోదరభావం గొప్పదని దుఃఖిస్తాడు. రాముడంతటి ధీరోదాత్తుని హృదయాన్ని చూరగొన్న మహాత్ముడు లక్ష్మణుడు.

కర్తవ్యదీక్ష :

కర్తవ్యనిర్వహణలో అచంచలమైన దీక్ష, నిత్య జాగ్రద వస్థ మనిషికి అత్యంతావశ్యకమని తన జీవితంలో నిరూపించిన వ్యక్తి లక్ష్మణుడు. సీతారాములను అన్నివిధాలా రక్షించవలసిన భారాన్ని తన తలపై వేసుకున్నప్పుడు వ్యవర భావాలకు తావుండదు,

అల్లంత దూరాన భరతుడు సైన్యసమేతుడై తామున్న కుటీరానికి వస్తున్నప్పుడు లక్ష్మణుడు కోపంతో ఎంత మండిపోతాడో రక్షణ భారాన్ని తలచుకుని అంతగా సంసిద్ధుడౌతాడు కూడా. అడవిలో కూడా సుఖంగా ఉండనీయక తమను భరతుడు బాధించడానికి వస్తున్నాడనే దురభిప్రాయంతో లక్ష్మణుడు మరొక్కసారి మరుగుతున్న పాలలా పొంగిపోతాడు; కాని భరతుని కౌగిట్లో ఎంత చల్లదనముందోమరి! అట్టే చల్లబడిపోతాడు. భరతుణ్ణి అపార్థం చేసుకున్నందుకు ఎంతో కుమిలిపోతాడు. పశ్చాత్తప్తుడౌతాడు.

ఈ విధంగా లక్ష్మణుడు ఎప్పటికప్పుడు కోపంతో మలీమస మైన తన గుండెను పశ్చాత్తాపంతో ప్రక్షాళనం చేసుకుంటాడు. అంతేకాని తొందరపాటుతో తాను అపార్థం చేసుకున్న భావాలు స్మృతులుగా హృదయంలో ఉండిపోవడం లక్ష్మణుని మనీషిత్వా నికి అల్లంతదూరాన ఉన్న పరిస్థితి.

ఒక అపశ్రుతి:

మూర్తీభవించిన ధర్మమైన తన అన్న శ్రీరామచంద్రునికి విధేయుడుగా ఉండడంతోనే తన జీవితసాఫల్యాన్ని సందర్శించ గలిగిన ధర్మజ్ఞుడు లక్ష్మణుడు. రావణవధానంతరం రాముడు అయోధ్యకు వచ్చి పట్టాభిషిక్తుడౌతాడు. ఇప్పటికీ ఆదర్శంగా ఉన్న రామరాజ్యానికి ఆనాటి ప్రజలు నోచుకున్నారు. ఆ రాముని వరి

పాలనంలో లేమికి లేమి ఏర్పడింది. రాముని పరిపాలనకు లక్ష్మణాదులు సహాయంగా ఉన్నారు. ఉన్నట్టుండి శత్రుశేషమో ఏమో ఈ రామరాజ్య మధుర సంగీతంలో ఒక అపశ్రుతి వినవచ్చింది. మరో మంథర రెండై దంపతుల రూపం దాల్చింది. ఆ దంపతులు ఒకనాడు మతిదప్పి కలహానికి దిగి ఒకరిపై నొకరు కల్లలను అపనిందలను చల్లుకున్నారు. ఆ చల్లుకున్న బురద రామరాజ్యంలోని ఒక చారునిపై పడింది. వివశురాలై సీత రావణాసురుని చెరలో కొంతకాలం ఉన్న తరువాత తెచ్చుకొని కాపురం చేయడానికి తాను రాముణ్ణేమీ కాదనీ, కొంతకాలంపాటు ఎక్కడో ఉన్న తన భార్య తనతో ఉండడానికి వీలులేదని అంటుండగా చారుడు విన్నాడు.

అన్న ఆనతి మిన్న అతనికి :

అంత పటిష్ఠమైన రాజ్యంలో చారుడు వించే ప్రభువు విన్నట్టేకదా! ప్రజారంజనం కోసం రాముడు సీతను పరిత్యజించటానికే నిర్ణయించుకున్నాడు. కాని ఆ నిరపరాధ జానకిని అడవిలో వదలడానికి ఎవడు సంసిద్ధుడౌతాడు? రామునికి మాత్రం సీత పవిత్రత తెలియదా? సీతకు విధించిన ఈ శిక్షను ఆచరణలో పెట్టగలవాడెవ్వడు? అంత నిగ్రహం కలవాడెవ్వడు? ఈ పని ఎవరికి చెప్పాలి? రాముని మనస్సులో ఈ ప్రశ్నలు ఉదయించినవి. నిర్వహించగల నిబ్బరం ఎవరిలో ఉందో అతనికి తెలుసు.



ఈపాటికి ఆవ్యక్తి ఎవరో మీకు గూడా తెలిసేఉంటుంది. రాముడు ధర్మానికి స్వరూపమైతే లక్ష్మణుడు ఆతని ఆజ్ఞాపాలనానికి మరో రూపం.

**అనుశాసనమే అన్నింటికీ మూలం:**

సీతను రథమెక్కించుకొని గంగాతీరానికి బయలుదేరాడు. అపుడామె గర్భంలో రఘువంశానికి ఉత్తరాధికారులు రూపు దిద్దుకుంటున్నారు. గంగాతీరంలో సీతను రథంనుంచి దింపి చెప్పలేక రాముని ఆనతి చెప్పాడు. జరిగిందంతా అన్యాయమని లక్ష్మణునికి తెలుసు. అయినా రాముణ్ణి ఒక్కమాట అనలేదు. సీతకు అభివందనాలు చేసి తిరిగి వెళ్ళాడు కొండంత దుఃఖంతో. ఈ ఘట్టం లక్ష్మణుని ధర్మనిర్వహణ స్వభావాన్ని కఠోరమైన అనుశాసనత్వాన్ని ప్రకటిస్తున్నది.

**త్యాగానికి మరో పేరు:**

పాపం! లక్ష్మణుడు పధ్నాల్గేళ్ళు ఇంటిని ఇల్లాలిని విడిచి ఎలా ఉండగలిగాడు? కంటినిండ నిద్రలేక ఎలా బ్రతుక గలిగాడు? ఈ ప్రశ్నలకు పండితులిచ్చే సమాధానాలు మనకు తెలుసు; కారణ జన్ముడంటారు. అనంతుని అవతారం అంటారు. ధర్మమూర్తి అంటారు. కాని రాముణ్ణి దైవంగా భావించే జానపదులు లక్ష్మణుణ్ణి అర్థంచేసుకున్న తీరువేరు; అతని జీవితాన్ని వ్యాఖ్యానించిన అమాయ

కత్వం వేరు. వారి కథనంలోని సొగసులు వేరు. లక్ష్మణునివట్ల ఎంత అప్యాయతను కనపరచినారు వాళ్లు! ఎంత సున్నితంగా అతని బ్రతుకుబరువులను అంచనా కట్టారు!

ఎందుకిలా నవ్వాడు?

శ్రీరామపట్టాభిషేకోత్సవాలు మహావైభవంగా జరుగుతున్నాయి. అయోధ్యానగరం పెళ్ళికూతురులా అలంకరించుకున్నది. రాముడు సింహాసనం అధిష్ఠించాడు. సీత ప్రక్కన కూర్చుని ఉంది. హనుమంతుడు పాదాలవద్ద కూర్చుని ఉన్నాడు. లక్ష్మణుడు ధనుర్ధరుడై నిలుచున్నాడు. సుగ్రీవ-అంగద-విభీషణాదులు వసిష్ఠాది మునిశ్రేష్ఠులు పరమేశ్వరాది సకలదేవతలూ కొలువు నలంకరించి ఉన్నారు. అలా నిలిచి ఉన్న లక్ష్మణుడు ఉండి ఉండి ఒక్కసారి కిల కిల నవ్వుతాడు.

పట్టాభిషేకం తరువాత:

సభలో ఉన్నవారందరూ లక్ష్మణు నంతటివాడు నవ్వగా తాము చేసిన తప్పిదాలను ఎల్లిదాలను తలపోసుకుంటారు. అన్నకు ద్రోహం చేసినానని విభీషణుడు, అదరాని మాటలాడినానని సీత, అన్నను చంపించితినని సుగ్రీవుడు, జాలరివాళ్ళ అమ్మాయిని నెత్తి కెక్కించుకుంటినని శివుడు లోలోన తబ్బిబ్బు పడతారు. సభలోని అందరి ముఖాల్లో విన్నదనం వ్యాపించింది. సభలో నవ్వి అమర్యా

దగా ప్రవర్తించినందుకు లక్ష్మణుని కంఠాన్ని తెగవేయాలని రాముడు కత్తి దూస్తాడు. సభాసదులు అడ్డంవస్తారు. రాముడు లక్ష్మణుణ్ణి నవ్వుకు కారణమేమిటని అడుగుతాడు. అప్పుడు లక్ష్మణుడు తాము అడవిలో ఉన్నప్పుడు నిద్ర స్త్రీరూపంలో వచ్చి తనను ఆవహిస్తానంటే తాను అప్పుడు అన్నసేవలో ఉన్నానని, పట్టాభిషేకం అయిన తర్వాత రావలసిందని ఆమెతో అన్నట్లూ, అందుకే తనకిప్పుడు కునుకుపట్టగా నవ్వువచ్చినట్లు చెప్పుతాడు. రాముడప్పుడు కరుణాంతరంగుడై లక్ష్మణుని సేవాతత్పరతను పొగిడి మన్నించాడట. రాముని ఆత్మీయత పొంగులు వారిందట. ఈ కథ రామాయణంలో లేదు. కాని లక్ష్మణునికి జానపదులు ఈ విధంగా నివాళులు సమర్పించుకున్నారు. యుక్తి యుక్తంగా ఉన్న జానపదుల కల్పన పామరులను అలరించింది. పండితుల శిరస్సులను ఊపగలిగింది.

## లక్ష్మణుడే రామానుజుడు!

అన్నదమ్ములు ఒకరికొకరు సఖ్యంగా ఉంటే రామలక్ష్మణులు అంటారు. అన్నకోసం సర్వస్వం ధారపోసిన తమ్ముడుంటే లక్ష్మణుడంటారు. పాలుపొంగితే మీగడ అయినట్లు లక్ష్మణునికోపం పొంగితే ధర్మం అవుతుంది. లక్ష్మణుడు రామానుజుడు-అంటే రామునికి తమ్ముడు. లక్ష్మణుడు ఆదిశేషుని అవతారం. భక్తి పారమ్యాన్ని బోధించిన శ్రీమద్రామానుజాచార్యులుకూడా ఆదిశేషుని అవతారమని ప్రతీతి.

## రామునికోసం నిన్ను కన్నాను:

భారతీయుల జీవితంలో సాహిత్యంలో లక్ష్మణుని వ్యక్తిత్వమే ఒక పదబంధం. అతని సౌశీల్యం ఆదర్శం. నవవిధ భక్తులలో దాస్యభక్తికి లక్ష్యప్రాయుడు లక్ష్మణుడు. రాముడు లోకహితార్థం అవతరించాడని భారతీయుల విశ్వాసం. రామాయణంలో సుమిత్ర లక్ష్మణుడు రామునివెంట అడవికి పోతున్నప్పుడు "నాయనా! లక్ష్మణా! లోకం కోసం కౌసల్య రాముణ్ణి కన్నది. నేను రాముని కోసం నిన్ను కన్నాను" అంటుంది. అంటే జీవితం భగవదర్పితమైనప్పుడే ధన్యం. ఇదే లక్ష్మణుని ఆదర్శం. అందుకే లక్ష్మణుడు అందరికి ఆరాధనీయుడు అనుసరణీయుడు ప్రాతస్స్మరణీయుడుకూడ అయినాడు.

## కర్మయోగానికి ప్రతీక:

ఇంతటి మహనీయుని జీవితాన్ని రసాత్మకంగా అందించిన వాల్మీకి ధన్యుడు. అతని కావ్యం ఆతడన్నట్టే గిరులు ఝరులు భూలోకంలో ఉన్నంతకాలం కళకళలాడుతూ ఉంటుంది. రామాయణంలో అసత్యంలేదు. దోషంలేదు. ఆ[illegible]నం చేయగలిగిన మహాకావ్యం. ఆ కావ్యసరిత్తుకు రెండంచులు ఒకడు రాముడు మరొకడు లక్ష్మణుడు. ఒకడు జ్ఞానయోగానికి ప్రతీక మరొకడు కర్మయోగానికి ప్రతీక.

TIRUPATI